


గీతా ధ్యానమ్

ఓం పార్థాయ ప్రతిబోధితాం భగవతా నారాయణేన స్వయమ్
వ్యాసేన గ్రథితాం పురాణ మునినా మధ్యే మహాభారతమ్ ।
అద్వైతామృత వర్షిణీం భగవతీం అష్టాదశాధ్యాయినీమ్
అంబ త్వామనుసన్దధామి భగవద్గీతే భవద్వేషిణీమ్ ॥ 1

అంబ = జననీ;
భగవద్గీతే = భగవద్గీతా;
భగవాతా = భగవంతుడైన;
నారాయణేన = నారాయణునిచే;
స్వయమ్ = స్వయంగా;
పార్థాయ = అర్జునునికి;
ప్రతిబోధితామ్ = ఉపదేశింపబడ్డావు;
పురాణ మునినా = పురాణ ఋషియైన
వ్యాసేన = వ్యాసునిచే;
మధ్యే మహాభారతమ్ = మహాభారత మధ్య భాగమున;
గ్రథితామ్ = కూర్చబడ్డావు;
అద్వైత అమృత = అద్వైతమనే అమృతాన్ని;
వర్షిణీమ్ = వర్షించేటటువంటి;
భవ ద్వేషిణీమ్ = భవసాగరాన్ని తొలగించేటటువంటి;
అష్టాదశ అధ్యాయినీమ్ = పద్దెనిమిది అధ్యాయాలుగా విభజింపబడి ఉన్న;
భగవతీమ్ = ఈశ్వరివైన;
త్వామ్ = నిన్ను;
అనుసందధామి = ధ్యానిస్తున్నాను.

తా॥ జననీ భగవద్గీతా! స్వయంగా శ్రీకృష్ణభగవానునిచే నీవు పార్థునికి ఉపదేశింపబడ్డావు. పురాణఋషియైన వ్యాసమహర్షిచే మహాభారతంలో (భీష్మపర్వం 25 నుండి 42వ అధ్యాయం వరకు ఏడువందల శ్లోకాలుగా) కూర్చబడ్డావు. అష్టాదశాధ్యాయాత్మికమైన రూపాన్ని ధరించి, నీవు అద్వైతామృతాన్ని వర్షిస్తున్నావు. భవసాగరాన్ని తొలగించే తల్లివైన నిన్ను ధ్యానిస్తున్నాను. 1

నమోఽస్తుతే వ్యాస విశాల బుద్ధే ఫుల్లారవిన్దాయత పత్రనేత్ర ।
యేనత్వయా భారత తైల పూర్ణః ప్రజ్వాలితో జ్ఞానమయః ప్రదీపః ॥ 2

విశాల బుద్ధే = మహామతీ;	**భారత తైల పూర్ణః** = మహాభారతమనే తైలంతో నింపబడిన;
ఫుల్ల అరవింద	**జ్ఞానమయః** = జ్ఞానాన్ని ఉపదేశించే;
ఆయతపత్ర నేత్ర = వికసించిన పద్మ పత్రాల వంటి కన్నులు గల	**ప్రదీపః** = దీపం;
వ్యాస = వ్యాస దేవా;	**ప్రజ్వాలితః** = వెలిగింపబడిందో;
యేన = ఏవిధంగా;	**తే** = (అటువంటి)నీకు;
త్వయా = నీ చేత;	**నమః** = నమస్కారము;
	అస్తు = అగుగాక (చేస్తున్నాను).

తా॥ వికసించిన పద్మపత్రాల వంటి కన్నులుగల మహామతి అయిన ఓ వ్యాసదేవా! మహాభారతమనే తైలంతో నింపబడిన జ్ఞానదీపం వెలిగించినటువంటి నీకు నమస్కారం చేస్తున్నాను. 2

ప్రపన్న పారిజాతాయ తోత్రవేత్రైక పాణయే ।
జ్ఞానముద్రాయ కృష్ణాయ గీతామృత దుహేనమః ॥ 3

ప్రపన్న పారిజాతాయ = శరణాగతులకు కల్పవృక్ష సదృశుడు;	గీతాఅమృతదుహే = గీతా అనే అమృతాన్ని పితుకువాడు;
తోత్ర వేత్ర	**జ్ఞాన ముద్రాయ** = జ్ఞానముద్రను ధరించినవాడు అగు;
ఏక పాణయే = ఒక చేత పశువులను కాచే కఱ్ఱను ధరించినవాడు;	**కృష్ణాయ** = శ్రీకృష్ణునికి;
	నమః = నమస్కారం.

తా॥ శరణాగతులకు కల్పవృక్షసదృశుడూ, ఒక చేత ఆవులను తోలడానికి కఱ్ఱను ధరించేవాడూ, గీతా అనే అమృతాన్ని పితికేవాడూ, జ్ఞానముద్రాధరుడూ[1] అయిన శ్రీకృష్ణ భగవానునికి నమస్కారం. 3

1. తర్జనీ (చూపుడు వేలు) అంగుష్ఠాల (బొటనవేలు) అగ్రభాగాన్ని సంయుక్తం చేస్తే జ్ఞానముద్ర అవుతుంది.

సర్వోపనిషదో గావో దోగ్ధా గోపాలనన్దనః ।
పార్థో వత్సః సుధీర్భోక్తాదుగ్ధం గీతామృతం మహత్ ॥ 4

సర్వ ఉపనిషదః	= ఉపనిషత్తులన్నీ;	వత్సః	= దూడ;
గావః	= ఆవులు;	సుధీః	= వివేకవంతులు;
గోపాల నన్దనః	= శ్రీకృష్ణుడు;	భోక్తా	= త్రాగేవారు;
దోగ్ధా	= పితికేవాడు;	గీతా అమృతమ్	= గీతా అనే అమృతం;
పార్థః	= అర్జునుడు;	మహతా దుగ్ధమ్	= మేలైన పాలు.

తా॥ ఉపనిషత్తులన్నింటినీ ఆవులుగా, అర్జునుణ్ణి గోవత్సంగా (దూడ) చేసి శ్రీకృష్ణుడు గీతామృతమనే మేలైన పాలు పితికి అందించగా, వివేకవంతులు వాటిని త్రాగుతారు. 4

వసుదేవసుతం దేవం కంస చాణూర మర్దనమ్ ।
దేవకీ పరమానన్దం కృష్ణం వన్దే జగద్గురుమ్ ॥ 5

వసుదేవ సుతమ్	= వసుదేవ పుత్రుడు;	జగద్గురుమ్	= జగద్గురువు;
కంస చాణూర మర్దనమ్	= కంస చాణూర సంహారకుడు;	దేవమ్	= భగవంతుడైన;
దేవకీ పరమ ఆనన్దమ్	= దేవకీ దేవికి పరమానందదాయకుడు;	కృష్ణమ్	= శ్రీకృష్ణునికి;
		వన్దే	= నమస్కరించెదను.

తా॥ వసుదేవ పుత్రుడూ, కంస చాణూరలను సంహరించినవాడూ, దేవకీ దేవికి పరమానందాన్ని కలిగించేవాడూ, జగద్గురువూ అయిన శ్రీకృష్ణునికి నమస్కరిస్తాను. 5

భీష్మద్రోణతటా జయద్రథజలా గాన్ధార నీలోత్పలా
శల్యగ్రాహవతీ కృపేణ వహనీ కర్ణేన వేలాకులా ।
అశ్వత్థామ వికర్ణ ఘోరమకరా దుర్యోధనా వర్తినీ
సోత్తీర్ణా ఖలు పాణ్డవై రణనదీ కైవర్తకః కేశవః ॥ 6

భీష్మద్రోణ	= భీష్మద్రోణులు;	అశ్వత్థామ	= అశ్వత్థామ;
తటా	= తీరములు;	వికర్ణ	= వికర్ణులు;
జయద్రథ	= జయద్రథుడు;	ఘోర మకరా	= భయంకర మొసళ్ళు;
జలా	= నీరు;	దుర్యోధన	= దుర్యోధనుడు;
గాంధార	= గాంధారరాజు;	ఆవర్తినీ	= సుడిగుండం;
నీల ఉత్పలా	= నల్ల కలువ;	సా	= ఆ;
శల్య	= శల్యుడు;	రణ నదీ	= యుద్ధ నది;
గ్రాహవతీ	= సొరచేప;	ఖలు	= వాస్తవంగా
కృపేణ	= కృపుడు;	పాండవైః	= పాండవులచే;
వహనీ	= ప్రవాహము;	ఉత్తీర్ణా	= దాటబడినది;
కర్ణేన	= కర్ణుడు;	కేశవః	= కృష్ణుడు;
వేలా అకులా	= తరంగాలు;	కైవర్తకః	= కర్ణధారుడు;

తా॥ భీష్మద్రోణులనే తీరాలు, జయద్రథుడనే నీరు, గాంధారరాజనే నల్ల కలువ, శల్యుడనే సొరచేప, కృపుడనే ప్రవాహం, కర్ణుడనే తరంగాలు అశ్వత్థామ వికర్ణులనే భయంకర మొసళ్ళు, దుర్యోధనుడనే సుడిగుండం గల కురుక్షేత్ర యుద్ధమనే నదిని పాండవులు వాస్తవంగా శ్రీకృష్ణుడు కర్ణధారుడై ఉండుట చేత దాటగలిగారు. 6

పారాశర్యవచః సరోజమమలం గీతార్థగన్ధోత్కటం
నానాఖ్యానక కేసరం హరికథా సమ్బోధనా బోధితమ్ ।
లోకే సజ్జన షట్పదైరహరహః పేపీయమానం ముదా
భూయాద్భారత పఙ్కజం కలిమల ప్రధ్వంసినః శ్రేయసే ॥ 7

పారాశర్య = పరాశరపుత్రుడగు వ్యాసుని;
వచః సరోజమ్ = వాక్కులనే సరస్సులో ఉద్భవించినది;
నానా ఆఖ్యానక కేసరమ్ = అనేక విధాలైన ఉపాఖ్యానాలను మకరందంగా గల;
హరికథా సంబోధన ఆబోధితమ్ = హరికథా ప్రసంగాలతో వికసించి;
(మరియు, దేనియందు)
లోకే = జగత్తులో;
సత్-జన-షట్పదైః = సజ్జనులనే భ్రమరాలచే;

అహరహః	= ప్రతిదినం;	అమలమ్	= నిర్మలమైన;
ముదా	= సంతోషంతో;	భారత పంకజమ్	= భారతమనే పద్మం;
పేపీయమానవ్	= మళ్ళీ మళ్ళీ ఆస్వాదించబడుతున్న;	నః	= మాకు;
		శ్రేయసే	= శ్రేయోదాయకం;
కలిమల ప్రధ్వంసి	= కలిదోషాలను నాశనమొనర్చే;	భూయాత్	= అగు గాక.
గీతా అర్థ గంధ ఉత్కటమ్	= గీతా అనే సుగంధం కలిగిన;		

తా॥ పరాశర పుత్రుడైన వ్యాసుని వాక్కులనే సరోవరంలో ఉద్భవించినదీ, హరికథా ప్రసంగాలతో వికసించినదీ, అనేక విధాలైన ఉపాఖ్యానాలను మకరందంగా కలిగి, జగత్తులో సజ్జనులనే భ్రమరాలు నిత్యం పానమొనర్చే మధువు కలదీ, కలిదోషాలను నాశనమొనర్చే గీతా అనే సుగంధంతో ఒప్పారుతున్న మహాభారతం అనే పద్మం మాకు శ్రేయోదాయకం అగుగాక! 7

మూకం కరోతి వాచాలం పఙ్గుం లఙ్ఘయతే గిరిమ్ ।
యత్కృపా తమహం వన్దే పరమానన్ద మాధవమ్ ॥ 8

యత్కృపా	= ఎవరి కృప;	లంఘయతే	= దాటింపజేస్తున్నదో;
మూకమ్	= మూగ వాణ్ణి;	తమ్	= ఆ (అటువంటి);
వాచాలమ్	= వక్తగా;	పరమానంద మాధవమ్	= పరమానంద స్వరూపుడైన మాధవునికి;
కరోతి	= చేస్తున్నదో;		
పంగుమ్	= కుంటి వానిని;	అహమ్	= నేను;
గిరిమ్	= పర్వతాన్ని;	వందే	= నమస్కరిస్తాను.

తా॥ ఎవరి కృప మూగవాణ్ణి వక్తగా చేస్తున్నదో, కుంటి వాణ్ణి పర్వతం దాటింపజేస్తున్నదో, అటువంటి పరమానంద స్వరూపుడైన మాధవునికి నమస్కరిస్తాను. 8

యం బ్రహ్మా వరుణేన్ద్ర రుద్రమరుతః స్తున్వన్తి దివ్యైఃస్తవైః
వేదైః సాఙ్గ పదక్రమోపనిషదైర్గాయన్తి యం సామగాః ।

ధ్యానావస్థిత తద్గతేన మనసా పశ్యన్తి యం యోగినో
యస్యాన్తం న విదుః సురాసురగణాదేవాయ తస్మైనమః ॥ 9

బ్రహ్మా:	= బ్రహ్మ;	యమ్	= ఎవరిని;
వరుణ	=వరుణుడు;	గాయంతి	= పాడుతున్నారో;
ఇంద్రః	=ఇంద్రుడు;	యోగినః	= యోగులు;
రుద్రః	= రుద్రుడు;	ధ్యాన అవస్థిత తద్గతేన	= ధ్యాన నిష్ట గల;
మరుతః	= మరుత్తులు;	మనసా	= మనస్సుతో;
దివ్యైః	= దివ్యములైన;	యమ్	= ఎవరిని;
స్తవైః	= స్తవాలతో;	పశ్యంతి	= దర్శిస్తున్నారో;
యమ్	= ఎవరిని;	సుర అసుర గణాః	= దేవ, రాక్షస గణాలు;
స్తున్వంతి	= స్తుతిస్తున్నారో;	యస్య	= ఎవరి;
సామగాః	= సామ గాయకులు;	అంతమ్	= అంతాన్ని;
స అంగ పద క్రమ ఉపనిషద్మైః	= అంగ పద క్రమోపనిషత్తులతో కూడిన;	న విదుః	= ఎరుగరో;
		తస్మై దేవాయ	= ఆ పరమాత్మకు;
వేదైః	= వేదాల చేత;	నమః	= నమస్కారము.

తా॥ బ్రహ్మ, వరుణుడు, ఇంద్రుడు, రుద్రుడు, మరుత్తు మొదలైన దేవతలు ఎవరిని దివ్యమైన స్తోత్రాలతో స్తుతిస్తున్నారో; సామగాయకులు ఎవరికి అంగ, పద, క్రమ, ఉపనిషత్తులతో ఉన్న వేదాలచే గానం చేస్తున్నారో; యోగులు ధ్యాన నిష్ఠతో మనస్సును ఏకాగ్ర పరచి ఎవరిని దర్శిస్తున్నారో; దేవ, రాక్షస గణాలు ఎవరి అంతాన్ని ఎరుగకున్నారో అట్టి పరమాత్మకు నమస్కారము.
9



‘భవభయమపహంతుం జ్ఞానవిజ్ఞానసారంనిగమకృదుపజహ్నే భృంగవద్వేదసారమ్ ।
అమృతముదధితశ్చాపాయయద్భృత్యవర్గాన్పురుషమృషభమాద్యం కృష్ణసంజ్ఞం నతోస్మి ॥’

‘య ఏతదానందసముద్రసంభృతం జ్ఞానామృతం భాగవతాయ భాషితమ్ ।
కృష్ణేన యోగేశ్వరసేవితాంఘ్రిణా సచ్ఛ్రద్ధయాఽఽసేవ్య జగద్విముచ్యతే ॥’